# ENGLISH - ENGLISH AT A GALNCE (2022 - 2023)

## ఇంగ్లీష్ ఎట్ ఎ గ్లాన్స్ పుస్తకావిష్కరణ

**చార్మినార్, జూన్ 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాలకు చెందిన ఇంగ్లీషు విభాగం అధ్యాపకులు రూపొందించిన ఇంగ్లీషు ఎట్ ఎ గ్లాన్స్ ఆంగ్ల భాషా పాఠ్య పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమీషనర్ నవీన్ మిత్తల్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మొదటి సారిగా హైదరాబాద్ నగరంలోని నాలుగు కళాశాలల్లో ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్ర విభాగాలలో బిఏ ఆనర్స్ కోర్సును ప్రవేశ పెట్టాయి. ఈ కోర్సులు చదువుచున్న మొదటి సంవత్సరం విద్యార్థులు కోసం ప్రభుత్వం సిటీ కాలేజ్ ఇంగ్లీషు విభాగం అధ్యాపకులు డాక్టర్.ఆదిరమేష్ బాబు, డాక్టర్ కృష్ణ చంద్ర కీర్తి, కె.శ్రీకాంత్ రెడ్డిల సంపాదకత్వంలో ఈ ఇంగ్లీషు పుస్తకాన్ని రూపొందించారు. కొత్తగా రూపొందించిన ఇంగ్లీషు పాఠ్య పుస్తకం ఆంగ్ల వ్యాకరణం, పద సంపద, ప్రాథమిక భాషా నైపుణ్యాలను అందిస్తుంది. విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్ తెలిపారు.



పుస్తకావిష్కరణలో పాల్గొన్న నవీన్ మిత్తల్

Tue, 07 June 2022
https://epaper.vaartha.com/c/6848

## 'English at a Glance' textbook launched

CITY BUREAU
Hyderabad:

Commissioner of Collegiate Education Navin Mittal on Monday launched 'English at a Glance', the English language textbook for the first-year students of BA Honours programme.

The programme in Economics and Political Science was introduced in four colleges in Hyderabad during the present academic year. In view of this, the faculty from the Department of English, Government City College, developed the textbook as per the syllabus. The book offers a package of grammar, vocabulary and LSRW skills through texts that are Indian in content. It attempts to familiarise students with the Indian realities and helps them in enhancing their English language skills.

Government City College principal Dr P Bala Bhaskar said it was the first time that a college has come out with a book for its course. He opined that the book would be helpful to the students.

## ఇంగ్లిష్ ఎట్ ఏ గ్లాన్స్ ఆవిష్కరణ



**దిశ, చార్మినార్:** హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజ్, ఇంగ్లిష్ విభాగం అధ్యాపకులు, రూపొందించిన 'ఇంగ్లిష్ ఎట్ ఏ గ్లాన్స్' ఆంగ్ల భాషా పాఠ్యపుస్తకాన్ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిథల్ సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ తొలిసారిగా హైదరాబాద్‌లోని నాలుగు కళాశాలల్లో ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్ర విభాగాల్లో బీఏ ఆనర్స్ కోర్సు ప్రవేశపెట్టాయి. ఈ కోర్సులు చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజ్, ఇంగ్లిష్ విభాగం అధ్యాపకులు డా. ఆది రమేశ్ బాబు, డా. కృష్ణ చంద్ర కీర్తి, కే శ్రీకాంత్ రెడ్డి సంపాదకత్వంలో ఈ పుస్తకాన్ని వెలువరించారు. ఈ పాఠ్య పుస్తకం ఆంగ్ల వ్యాకరణం, పద సంపద, ప్రాథమిక భాషా నైపుణ్యాలను అందిస్తుంది. పాఠ్య పుస్తకం, దేశంలోని వాస్తవికతను విద్యార్థులకు పరిచయం చేస్తూ, వారి ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఒక కళాశాల తన కోర్సుకు సంబంధించిన పాఠ్య పుస్తకాన్ని విడుదల చేయడం బహుశా ఇదే తొలిసారి అని, విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని ప్రభుత్వ సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పీ బాల భాస్కర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆంగ్ల విభాగ అధ్యాపకులను ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

Tue, 07 June 2022
https://epaper.dishadaily.com/c/68484880

## 'ఇంగ్లిష్ ఎట్ ఎ గ్లాన్స్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నవీన్ మిత్తల్ తదితరులు

**చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాల ఇంగ్లిష్ విభాగం అధ్యాపకులు రూపొందించిన 'ఇంగ్లిష్ ఎట్ ఎ గ్లాన్స్' ఆంగ్ల భాషా పాఠ్య పుస్తకాన్ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ తొలిసారిగా హైదరాబాద్‌లోని నాలుగు కళాశాలల్లో అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం విభాగాల్లో బీఏ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాయి. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజీ ఇంగ్లిష్ విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆది రమేశ్ బాబు, డాక్టర్ కృష్ణచంద్ర కీర్తి, కె.శ్రీకాంత్ రెడ్డి సంపాదకత్వంలో పుస్తకాన్ని వెలువరించారు. ఆంగ్ల వ్యాకరణం, పదసంపద, ప్రాథమిక భాషా నైపుణ్యాలను అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్ అన్నారు.

Tue, 07 June 2022
https://epaper.sakshi.com/c/68484980